ఆదివారం అనుబంధం
'బతుకమ్మ' స్థానంలో..
తిథి, వార, నక్షత్రాలతో కూడిన
నమస్తే తెలంగాణ
2024 క్యాలెండర్
నేటి సంచికతో
ఉచితంగా
అందుకోండి.



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



కర్తవ్యపథ్‌లో ఖేల్‌రత్న, అర్జున
**అవార్డులు వదిలి వెళ్లిన వినేశ్ ఫొగాట్**
**పోలీసుల అడ్డగింపు**
**కొనసాగుతున్న రెజ్లర్ల నిరసన**
› 12

ఆదివారం SUNDAY 31.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14
సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 186 ‖ వెల (Price) రూ.8.00
చవితి
ఆదివారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 5-52. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: చవితి పగలు 11-55 వరకు. నక్షత్రం: మఖ పూర్తి. వర్జ్యం: రాత్రి 7-10 నుంచి రాత్రి 8-57 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-27 నుంచి సాయంత్రం 5-51 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-22 నుంచి సాయంత్రం 5-06 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-54 నుంచి మర్నాడు ఉదయం 7-42 వరకు.
PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline




## అయోధ్యలో వాల్మీకి విమానాశ్రయం

- ఆధునీకరించిన రైల్వే స్టేషన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- అయోధ్యలో రూ.15 వేల కోట్ల పనులకు శంకుస్థాపనలు
- 22న శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ.. ఆ రోజు ఎవరూ రావొద్దు
- 23 నుంచి అయోధ్యకు అందరూ రావచ్చు: ప్రధాని మోదీ

అయోధ్యలో కొత్తగా నిర్మించిన 'మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. రామమందిర ప్రారంభోత్సవం కోసం యావత్తు ప్రపంచం ఎదురుచూస్తున్నదని అన్నారు. తెలంగాణలో జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ సమ్మక్క సారక్క, నాగోబా జాతరల గురించి మోదీ ప్రస్తావించారు. › 7

# పవర్.. ఫైటింగ్

విద్యుత్తుపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం




### విద్యుత్తు సంస్థలకు అప్పులు ఉండొద్దు

- కరెంటు కొనేందుకు 30 వేల కోట్ల ఖర్చు
- యాదాద్రి పవర్ ప్రాజెక్టు కోసం 50 వేల కోట్ల అప్పుచేసిన గత సర్కారు
- సబ్ క్రిటికల్ కంటే సూపర్ క్రిటికల్ బెటర్
- విద్యుత్తు ఉత్పత్తిలో సాంకేతికతను వాడాలి
- ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించాలి
- అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- భద్రాద్రి పవర్ ప్లాంట్ సందర్శన.. అధికారులతో సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): పవర్ సెక్టార్లపై అప్పులు ఉండొద్దని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్తు కొనటానికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేసిందని, రాష్ట్ర విభజన నాటికి రూ.7,250 కోట్ల అప్పులు ఉండగా, యాదాద్రి పవర్ ప్రాజెక్టు కోసం రూ.50 వేల కోట్లు అప్పులు చేసిందని తెలిపారు. అప్పుల నుంచి బయటపడాలంటే అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. పవర్ › 2వ పేజీలో

### రాజస్థాన్ 'కరెంట్' అప్పు 53 వేల కోట్లు!

- 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వలేక, 24 గంటల కరెంట్ చేతకాక అప్పుల కథలు
- అబద్ధాలు ఆడి ప్రజల నుంచి తప్పించుకోలేరు
- హామీలను నిలబెట్టుకోలేక కొత్త డ్రామాలు
- కేసీఆర్ పాలనలో కడుపు నిండా కరెంట్
- ఆ లోటు ఇప్పుడు ప్రజలకు కనిపిస్తున్నది
- కేసీఆర్ చేసినదాంట్లో 10 శాతమైనా చేస్తారా?
- కొత్త రేషన్‌కార్డు దరఖాస్తు ముచ్చటే లేదు
- దరఖాస్తుల్లో అకౌంట్ నంబర్ లేదెందుకు?
- జైలుకు పోతేనే తెలంగాణ ఉద్యమకారులట?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఆరు గ్యారెంటీల హామీలు ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు అంటూ తప్పించుకోవాలని చూస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. శనివారం బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించారు. కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ కథ మొదలైందని ప్రజలు అప్పుడే అనుకుంటున్నారని చెప్పారు. మంత్రులు అధికారులపై చిందులేసినంత మాత్రాన అబద్ధాలు › 2వ పేజీలో

- గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లకు 5లక్షల ప్రమాదబీమా



ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ డెలివరీ బాయ్ రిజ్వాన్ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయం చెక్కును అందజేస్తున్న సీఎం రేవంత్


# 13,000 కోట్ల అప్పు!

**పది విడతల్లో తీసుకోవాలని రేవంత్ సర్కారు నిర్ణయం**

**ఆర్బీఐ నివేదికలో వెల్లడి.. ఇప్పటికే డిసెంబర్‌లో 1,400 కోట్లు**

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రాబోయే 3 నెలల కాలానికి ఆర్బీఐ నుంచి రూ.13 వేల కోట్ల అప్పు తీసుకోవాలని తెలంగాణ సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు ఆర్బీఐకి ప్రతిపాదనలు పంపింది. 2024 జనవరి-మార్చి త్రైమాసికానికి సంబంధించి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తీసుకోనున్న రుణాల వివరాల నివేదికను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శనివారం విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం 3 నెలల కాలానికి రూ.13 వేల కోట్ల రుణం తీసుకోనున్నది. జనవరి › 2వ పేజీలో

**ఉమ్మడి జిల్లాకో స్కిల్ వర్సిటీ**
- మెగా డీఎస్సీ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి
- బడిలేని పంచాయతీ ఉండొద్దు: సీఎం › 3



## కొత్త ఏజీగా సుదర్శన్‌రెడ్డి

- న్యాయశాఖ ఉత్తర్వులు జారీ
- ముఖ్యమంత్రి రేవంత్ సిఫారసుకు గవర్నర్ తమిళిసై ఆమోదముద్ర
- ప్రమాణస్వీకారం చేసిన వెంటనే నియామకం అమల్లోకి

› 11



## మార్చి 18 నుంచి 'పది' పరీక్షలు

- ఆరు పేపర్లు.. ఏడు రోజులు
- ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు
- ఏప్రిల్ 2 వరకు పరీక్షలు
- ఎస్సెస్సీ బోర్డు షెడ్యూల్ విడుదల

› 8

## ఇరిగేషన్ శాఖకు కార్యదర్శి కావాలి!

- ప్రస్తుతం ఎఫ్ఏసీగా స్మితా సబర్వాల్
- కొత్త సర్కారు కొలువుదీరిన నాటి నుంచీ విధులకు దూరంగానే..
- మరొకరి కోసం సర్కారు వెతుకులాట
- పలువురు ఆఫీసర్లతో సంప్రదింపులు
- అందరి నుంచీ అదే నిరాసక్తత
- డిపార్ట్‌మెంట్‌లో సర్వత్రా చర్చనీయం

› 10

## కొడంగల్ అభివృద్ధికి ప్రత్యేక అథారిటీ


- 8 మండలాలతో 'కాడా' ఏర్పాటు
- చైర్మన్‌గా వికారాబాద్ కలెక్టర్
- స్పెషల్ ఆఫీసర్‌గా నాగర్‌కర్నూల్ ఆర్డీవో
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- లోక్‌సభ ఎన్నికల తర్వాత కొడంగల్ రెవెన్యూ డివిజన్ ప్రకటన?

› 10

డిసెంబర్ 7తర్వాత లగ్గమైనోళ్లకే
## లక్ష.. తులం బంగారం

- అధికారంలోకి వచ్చినప్పట్నుంచే స్కీంలు
- ఫిబ్రవరి నుంచి ఆరు గ్యారెంటీలు
- వచ్చే ఏడాది నుంచి విద్యా భరోసా
- బీడీ కార్మికులందరికీ పింఛన్
- 'ప్రజాపాలన'లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

› 3






## ఆర్టీసీ భూములు లీజుకు!

- జీహెచ్‌ఎంసీలోని 13.16 ఎకరాలకు టెండర్లు
- 18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం
- ఆ మరుసటి రోజే టెండర్ ఫలితాల ప్రకటన
- 100 కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలకు చాన్స్
- ఆదాయం సమకూర్చుకొనే పనిలో టీఎస్‌ఆర్టీసీ

› 10

## కరెంట్ కట్.. రోగి మృతి?

- వరంగల్ ఎంజీఎం దవాఖానలో ఘటన
- విద్యుత్తు అంతరాయంతో వెంటిలేటర్ పనిచేయకపోవడం వల్లేనని బంధువుల ఆరోపణ
- విద్యుత్తు అంతరాయంతో కాదు వ్యాధి తీవ్రత వల్లే మృతి.. ఎంజీఎం వైద్యుల స్పష్టీకరణ

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 30: వరంగల్ ఎంజీఎం దవాఖానలో శుక్రవారం రాత్రి కరెంటు సరఫరా నిలిచిపోవడంతో ఆర్ఐసీయూ విభాగంలో చికిత్స పొందుతున్న బొజ్జ భిక్షపతి(45) మృతి చెందినట్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మృతుడి కుటుంబసభ్యులు కూడా దీనిపైనే ఆరోపణలు చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజేశ్వరరావుపల్లెకు చెందిన బొజ్జ భిక్షపతి కాలేయ సంబంధ సమస్య (ఆల్కహాల్ లివర్ సిరోసిస్)తో నర్సంపేట ఏరియా దవాఖానలో చికిత్స తీసుకుంటున్నాడు. అక్కడి వైద్యుల సూచన మేరకు › 8వ పేజీలో



## పత్తి రైతుకు పుట్టెడు కష్టాలు

- ప్రభుత్వ మద్దతు ధర రూ. 7,020
- సీసీఐ ఇస్తున్నది రూ. 6,900 మాత్రమే
- రూ.6,500 ఇస్తున్న ప్రైవేటు వ్యాపారులు
- సాకులు చెబుతూ ధరలో కోతలు
- నిరుడు 14 వేలు పలికిన క్వింటాలు పత్తి
- మద్దతును 10 వేలకు పెంచాలని డిమాండ్

› 10

*ఈ ఏడాది పత్తిరైతుకు పుట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయి. నిరుడు రికార్డుస్థాయి ధర పలికిన పత్తికి ఈసారి మాత్రం మద్దతు ధర కూడా లభించకపోవడంతో అన్నదాతలు ఆందోళనలో మునిగిపోయారు. పత్తి మద్దతు ధర క్వింటాలుకు రూ. 7,020గా ఉండగా, ప్రైవేటు వ్యాపారులు రూ.6,500 చెల్లిస్తుండటం..కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కూడా మద్దతు ధరకు రూ.100 తక్కువగా రూ.6,900 ఇస్తుండటం రైతును కలవరపెడుతున్నది. నాణ్యత లేదని, పొడవు తగ్గిందని పలు రకాల సాకులు చెప్తూ మద్దతు ధరలో కోత పెడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.*



హైదరాబాద్ మదీనాబజార్ ప్రజాపాలన దరఖాస్తుల కోసం ఎగబడుతున్న జనం › 2

## ప్రజాపాలన గందరగోళం

**దరఖాస్తులు దొరక్క జనాల తిప్పలు.. వేకువజాము నుంచే సెంటర్ల వద్ద బారులు**

**కొన్నిచోట్ల రసీదులపై ఆశా వర్కర్ల సంతకాలు.. 3 రోజుల్లో 40, 57, 592 దరఖాస్తులు:సీఎస్**

## త్వరలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు

- మహిళల ఉచిత ప్రయాణానికి అనూహ్య స్పందన
- ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట
- త్వరలో పీఎఫ్, సీసీఎస్ బకాయిలు విడుదల చేస్తాం

› 10

**80 ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం**



## అమెరికాలో భారత కుటుంబం అనుమానాస్పద మృతి

- మసాచుసెట్స్‌లోని వారి ఇంట్లో ఘటన
- బయట వ్యక్తుల ప్రమేయం లేదు..
- గృహహింసే కారణం: పోలీసులు

› 7



## ఇజ్రాయెల్ దాడుల్లో 200 మంది మృతి

› 7

- హమాస్ ఉగ్రవాదులపై దాడులు ముమ్మరం
- యూనిస్ పట్టణంపై యుద్ధట్యాంకులు, గగనతల బాంబు దాడులు